
**సమాజం చౌరాస్తాలో నిల్చొని పరిశీలిస్తే....సమాజం ముందుకు పోతోందా? వెనక్కి పోతోందా? అసలు కదులుతోందా?**

**అసలే అరగంటకు గంటకో బస్సు- అదీ స్టేజిమీద ఆగదు. ఈ బస్సులవాళ్ళు చేసే సేవలో ప్రజలకు స్టాండింగ్ ప్రాక్టీస్, రన్నింగ్ ప్రాక్టీస్ ఇవ్వడం ఒకటి కాబోలు! యైట్ నంబర్ బస్సు కోసం నిలబడి నిలబడి కాళ్ళు పీక్కుపోతున్నాయి.**

ఒళ్ళంతా నీరసం. తల తిరుగుతోంది.... అదేదో బస్సు వచ్చేస్తోంది. హమ్మయ్య బస్సు వస్తోంది, వచ్చేసింది. కాని, అది 65. 8 కాదు. 8 కాదు. 8 ఎంతకూ రాదు..... నిలబడాలి- వచ్చేదాకా నిలబడాలి.... వెయిట్ చేస్తో.

అసలు జీవితంలో సగభాగం ఖర్చయేది నిద్రక్కాదు, ఈ వెయిటింగ్‌లకు. స్వంతంగా ఓ స్కూటర్ వుంటె.అమ్మో నాకా! అయితే నిలబడు.. పోనీ ఓ సైకిలు కొనుక్కోరాదు....? ఆ మూలనుంచి ఈ మూలకు సైకిలా! అసలే ఎరువులేసి పెంచుకుంటున్న బతుకులు.... నాలుగు రోజులు అలా సైకిలు తొక్కితే నలుగురు కావాలి.... అయితే రోజూ యిలా రోడ్డుమీద నిలబడాల్సిందే. నిలబడతా. నిలబడి నేను సైతం బజారుకొక ఆకారాన్ని అంకితమిస్తా....! ఇవ్వగాని కొంచెం పక్కకు నిలబడు. జీవితాన్నికూడా అంకితమిస్తావా! ఇవ్వను.... పక్కకు నిలబడతా. ఆ రాడ్ నానుకొని నిలబడితే బాగనే వుంటుంది కాని, వాడిగోల భరించలేం.... పెన్నులవాడి గోల. ఎంత పెద్ద గొడుగో! రంగు రంగుల గొడుగు....రంగు రంగుల గొడుగు రంగూను గొడుగు రీటాగొడుగు రీటా.... గొడుగు. తొడలపైకి గౌను. పచ్చటి బస్సు. అదిగో బస్సు వస్తోంది. 63. హాంగింగ్. లేడీస్ కూడా హాంగింగ్. డ్రైవర్ హుషారుగా తోలేస్తున్నాడు ... తోలేయడూ! లేడీస్ హాంగింగ్ !. పరుగెత్తుతున్నారు అందరు. స్పీడ్...కోయ్.... క్రాస్ కోసేయ్, కోసేశాడు, కో...అదేం సరసం నడిబజార్లో !. చేయి చేయి పట్టుకొని అలా రాసుకుంటూ. భార్యాభర్తలవుతే ఇంట్లో రాసుకు పూసుకు తిరగాలి, నడిబజార్లోనా సరసాలు. భుజం మీద. అదిగో నడుంమీద చెయ్యేసి దగ్గరికి జరుపుకుంటూ... ప్చ్!.... కాలం చెడిపోయింది. నాన్నమ్మ చెప్పింది నిజం. కాలం చెడిపోయింది. ఆ చీర అంత బిగుతుగానా...! ఎందుకు ?. అందంగా కనపడాలని. ఎవరికి ? రోడ్డుమీద ఎవరికి ? ఎవరికోసమేంటి, తనిష్టం. వొయ్యారంగా వొంగి ఫుట్‌మీది పూలు కొంటున్నది. ఎంతమంది చూస్తున్నారో అటువైపు.... వెధవలు. తొందరగా లేచి నిలబడదేం.... పోనీ కూర్చోబెదేం. "సార్. పెన్ తీసుకోండి" ఎవడ్రా వీడు..? "వుంది వద్దు." "ఇంకోటి తీసుకోండి సార్" ఇంకోటా! "అందంగా వున్నాయి సార్. బాగా రాస్తాయి" పోరా పానకంలో పుడక. ఏయ్ ఏయ్ ఏంటిది! ఎవడ్రా నెట్టేసేది? ఎవడ్రా రాస్కెల్ బస్సు తొంభై నంబర్ బస్సు. దాని స్టాప్ ఎక్కడో... ఇక్కడే స్టాప్ అయింది. అదెక్కడ ఆగితే అక్కడే స్టాప్ కిటికీ పక్కన కూర్చున్న అమ్మాయి అందంగా వుంది.... ఎంత పెద్ద కళ్ళో! చూస్తోంది... నన్నే.... అంతంత పెద్ద కళ్ళతో నేనెంత అందంగా కనిపిస్తున్నానో. వెధవది కాలర్ పైకి పోతోంది చేయి.. కాలర్ మగాడికి పైటలాంటిదట!.. అరరె ఆ అమ్మాయి మరొకని వైపు చూస్తోందేం! వాడు అదే పనిగా ఆ అమ్మాయిని చూస్తున్నాడు. ఛీ. సిగ్గులేని వెధవ. ఎలా చూస్తున్నాడో చూడు. ఈ బస్సు కదలదేం?. కదిలింది. ఆ అమ్మాయి కదిలింది. మళ్ళీ నా వైపు. పెద్ద పెద్ద కళ్ళతో. అబ్బ! ఎంత బాగున్నాయి ఆ కళ్ళు. అరరే ఆగగు. ఈ వెధవ బస్సు అప్పుడే కదలాలా ? వెళ్ళిపోతోంది. అమ్మాయి వెళ్ళిపోతోంది. పోతోంది.... పోవుచున్నావా యమధర్మరాజా. ఛా..ఇదేం పాట....పోవుచున్నావా...కలువకనుల చినదానా...ఓ.... కలువకనుల చినదానా.... అయ్యో మన ఘంటసాల... వెళ్ళిపోయావా.... వచ్చేస్తున్నారు. వాళ్ళొచ్చేస్తున్నారు.... పాడుతో- పక్కకు జరగండి. జరగండి. దూరం జరగండి....ముక్కు మూసుకోండి....కుష... కుష్టురోగులాళ్ళు.... దూరంగా తరిమేయండి.... వాళ్ళను దూరంగా. తరిమేయండి....తరిమేయండి రేపు నీకు కుష్టువస్తే?. ఆఁ. నాకెందుకు వొస్తుంది ? అన్నీ నీకు చెప్పేవస్తున్నాయా. బాబూ పైసా ధర్మం.... చిల్లర లేదు పో... వుంది కాని వేయబుద్ధి కాదు. దూరం దూరం రోడ్డుదాటి అటెళ్తే బాగుండు.... దాటేస్తె ? దాటెయ్యాలి- ఆటో, రిక్షా, సైకిలు, కారు దాటలేవ్ వెనక్కినడూ....బస్సు హారన్., విజిల్స్. అల్లరి-అరే ఏమైంది? ఆక్సిడెంటా? పరుగు పరుగు పరుగెతు. కాదు. ఆక్సిడెంట్ కాదు కొద్దిలో తప్పిపోయింది. ఎక్కడివాళ్ళక్కడికి వెళ్ళిపోతున్నారు నిరుత్సాహంగా ఆక్సిడెంటయితే బాగుండేది. ట్రాఫిక్ బంద్. గుంపులు గుంపులుగా జనం. ఆడ, మగ- యువకులు....యువతులు....నెట్టేసుకుంటో.... బోల్డు కాలక్షేపం ప్చ్. ఆక్సిడెంట్ కాలేదు. అందరూ వెళ్ళిపోతున్నారు-





# చౌరాస్తా

సదానంద్ శారద

వెళ్ళిపోవాలి. ఈ బస్సేది? ౮ రాదేం! దాటాలి - రోడ్డుదాటి.... బుక్స్టాల్ దగ్గర నిల్చొని. రంగురంగుల బొమ్మలు చూసో రోడు దాటేయాలి. ఆ బిచ్చగాళ్ళు దాటేస్తున్నారు. ఒకనిమీద ఒకడు ఎక్కి....ఆ పై వాడు కుంటాడు. నన్నడిగితే గుడ్డాడు. ఆ పైవాడు కాదోయ్ దాటేస్తున్నారు. నేను దాటాలి—దాటేశారు. దాటలేను. అమ్మో! ఏ కారో గుద్దుకుంటుంది. వాళ్ళకు... ఆ దాటినాళ్ళకు భయం లేదు. నిండా మునిగాక చలెక్కడిది? నాకు భయం.... చావంటె భయం. బతుకంటె భయం. ఆఫీసరంటె భయం...కోప్పడతాడు. కసురుకుంటాడు. ఎవరి పనీ నచ్చదు.... నీరజ పనే నచ్చుతుంది... నీరజ తప్పు చేసినా కోపంరాదు... నీరజ ఆడది. అందమైన ఆడది- సినిమాస్టారులాంటి ఆడది. అచ్చం సినిమా స్టారే. రంగురంగుల చీరలు.. లిప్‌సిక్..ముందు సగం. వీపు ఫుల్ కనిపించే బౌజులు....ఆఫీసరెందుకు కోప్పడతాడు? నీరజకూడా ఆఫీసరే-ఆఫీసర్‌కు ఆఫీసర్.. ఆఫీసర్ స్క్వేర్. నీరజ నాకంటె జూనియర్.. సర్వీస్‌లో. వయసులోకాదు- కాని తారుమారైంది. ప్రమోషన్ కొట్టేసింది. తారుమారవుతుంది.... ఆఫీసులో ఆడవాళ్ళంటె అంతా తారుమారే- సుబ్బిగాని సీటు ఖాళీ అయితె....నీరజేం చేసింది? తన సిస్టర్‌ను..అంటే ఇంకో నీరజను అప్పాయింట్ చేయించింది. పాపం గిరిగాడు!. ఎంత అవస్థలో. ఎన్ని కష్టాల్లో వున్నాడో! వాడెంతో చురుకైనవాడు.... కాని వాడెక్కడికి పోయినా అక్కడ నీరజలు వాళ్ళ చెల్లెండ్లు ఎదురవుతున్నారు. వాడి చురుకుదనం వాడిలోనే సమాధి! అందుకే వాడంటాడు- ఒరే కన్నా నేను ఆడదాన్నై పుడితే బాగుండేదిరా అని... పాపం! వాడి కుటుంబ పరిస్థితి చూస్తే జాలేస్తున్నది. వాడు ఉద్యోగం చేస్తేనే వాళ్ళింట్లో పొయ్యిలో పడుకున్న పిల్లి శాశ్వతంగా లేస్తుంది. అప్పటిదాకా దాన్ని లెమ్మనడానికి ఎవరికీ దమ్ముల్లేవు.. నీరజను కాదనడానికి ఎవరికీ దమ్ముల్లేవు. అందుకే చెల్లెల్ని తెచ్చిపెటింది ఆఫీసులో.-ఆ చెల్లెలి భర్త ఏదో కాలేజీలో లెక్చెరర్. యు. జి. సి స్కేళ్ళు రాకముందే నాలుగంకెల జీతమట! అయినా అతని భార్యకూ ఉద్యోగం స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరుగొద్దూ!. ఆ టి. వీ. లు ఎవరు కొంటారు? ఫైవ్‌స్టార్ హోటళ్ళ నెవరు పోషిస్తారు..? నీరజకో చెల్లెలు లేకపోతే గిరిగానికా ఉద్యోగం వచ్చేది. నీరజ మిస్‌కాదు. అయినా మిస్‌లాగుంటుంది. ఆమె మిష్టర్‌కూడా ఉద్యోగం చేస్తున్నాడు. తన హైహీల్సను. రంగు రంగుల చీరలను. వీపును. వలుచని కొంగులోంచి ఎత్తైన ముందు భాగాన్ని చూపిస్తున్నట్టే... అప్పుడప్పుడు స్కూటర్‌ను. భర్తను చూపిస్తుంది. తమకో ఖరీదైన కుక్కపిల్ల కూడా ఉన్నట్టు మాకెలా తెలియాలి....? కుక్కపిల్లనూ తెసుంది ఆఫీసుకి- దాన్ని కూడా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తాడు ఆఫీసర్- నీరజ కుక్కపిల్లకు ఎంతో ఖరీదైన ఆహారంపెట్టి పెంచుతోంది..... పెంచదూ, తనకు ఉద్యోగం తన భర్తకు ఉద్యోగం. రేపు ఆ కుక్కకీ ఓ ఉద్యోగం ఇప్పిస్తుంది. పాపం గిరిగాడు ....నేను కుక్కయి పుట్టినా బాగుండేదిరా అంటాడు. వాడి దిగులు, వాడి కష్టాలు వినేదెవరు? అమ్మా, నాన్న, చెల్లెలు, తమ్ముడు వాడి భుజాలమీద....ఎం చేయాల్రా అని ఏడుస్తాడు ఏం చేయను....? నేనూ మగవాణ్నే! ఉహ్.... గుప్‌మంది సెంటు వాసన. కొంగు మొహానికి తగిలేలా తీసి వేసుకొని పోతోంది... గబుక్కున ఆ కొంగుబట్టి లాగితే బాగుండేది- అంత నిర్లక్ష్యమా... పక్కన మగవాడు. పోనీ ఓ మనిషి వున్న ధ్యాసైనా లేకుండా. కారు దగ్గరికిపోతోంది భుజాల్ని గుద్దుకుంటో... డబ్బున్నోళ్ళకు పొగరెక్కువ. క్లబ్బుల్లోపడి పొర్లుతారం

# వెయ్యేళ్ళ తెలుగు పద్యం

**బడి** చనుదెంచు ఛాయ ధర పాంథుల తాపముతీర, నక్కడ
క్కడ తరుజాల మూలముల గ్రమ్మచు నిల్వగ, దానిగూర్చకో
వడి కరపాళి యొత్తి దినవల్లభు డల్లనసాగె, నాగన
య్యెడ నతి దీర్ఘభావము వహించె, నహంబులహో మహాగతిన్.

—రఘునాథ రాయలు

భీష్మమైన గ్రీష్మం వచ్చేసింది. వేసవిలో వగలు దీర్ఘంగా వుండటం అందరికీ తెలిసిందే. దానికి కారణం తన 'వాల్మీకి చరిత్రము'లో యిలా ఊహిస్తున్నాడు రఘునాథరాయలు.

సూర్యునితోపాటు ప్రయాణించే ఛాయ (నీడ) బాటసారుల తాపం తీర్చడం కోసం పాపం చెట్లకింద ఆగక తప్పలేదు. ఆగిన నీడను సూర్యుడు తనతోపాటు తీసుకునిపోయే ప్రయత్నంలో.... పగళ్ళు పెద్దవయ్యాయేమోనన్నట్లు పొడుగైపోయాయి.

వేసవిలో నీడకోసం బాటసారులు చెట్ల కిందికి చేరుకోడం సహజం. సహజమైనదే చెప్పి వూరుకుంటే కవిత్వం కాదు. బాటసారుల తాపం తీర్చడం కోసం నీడ చెట్లకింద ఆగిపోయింది అనడంతో మంచి స్ఫూర్తి. ఆర్ద్రత వచ్చేసింది. వేసవిలో కూడా మిటమధ్యాహ్నాల మాత్రమే బాటసారులు చెట్లకిందికి చేరతారు. ముఖ్యంగా, వేసవిలో మధ్యాహ్నమే దీర్ఘంగా వున్నట్లుంటుంది. మధ్యాహ్నపు నీడ కనుకనే "తరుజాల మూలముల" (చెట్ల మొదళ్ళలో) వుంది నీడ. సూర్యుడికి చేతులు తన కిరణాలే. అవి అనేకం. అందుకే కవి "కరపాళి" అన్నాడు. అన్నిటికంటే ముఖ్యమైనది— ఛాయ సూర్యుడి భార్య అని పురాణాలు చెప్పాయి. ప్రయాణంలో భార్య తనతో వచ్చేదాకా ముందు వెళుతున్న భర్త ఆగి తీసుకువెళ్ళడం స్వభావంలో వున్నదే. ఆ అంశాన్నే కల్పనలో స్వభావోక్తిగా కవి పొసగించాడు.

— శ్రుతి

దుకె. పశువులా రాసుకుంటూ పోతోంది. నిర్లక్ష్యం. ఒంటిమీద నిర్లక్ష్యం. అందుకే ఆ గుడ్డలు చూడు. సగం ఒళ్లు కనిపించేలా. అది ఫ్యాషన్.... ఈ మోడర్న్.... ఈ సివిలైజ్డ్ వరల్డ్‌లో లేడీస్ ఇలాగే వుంటారు... హిందీ సినిమాల్లో ఆడవాళ్ళు ఇలాగే వుంటారు. తెలుగు సినిమాల్లో మాత్రం వుండరా?.... ఇటువంటి విషయాల్లో మాత్రం పోటీలకు కొదవలేదు.... పోటీలుపడి తగ్గిస్తున్నారు— అమ్మాయిల దుస్తుల్ని దుశ్శాసనులా.... అవునూ, ఏది బస్సు?....ఎనిమిది రాదేం?....ఎక్కడన్నా ఆక్సిడెంటా?....ఛా..ఎప్పుడూ కీడునే శంకిస్తుంది మనసు. ఆరోజు....రవీంద్ర భారతి ముందు ఆక్సిడెంట్. అప్పటిదాకా అతని మీద ఒరిగి ఒరిగి కౌగిలించుకొని.... పల్లికిలించి గర్వంగా చూస్తో..ఢాం అని కింద బడింది.... స్కూటర్ మీదినుంచి- స్లాబు దగ్గర....ఆమె చీర....పాపం....అని జాలేసింది. తలా ఒకవిధంగా ఆదుకొని....దెబ్బలంతగా తగలనందువల్ల....వాళ్ళు మళ్ళీ స్కూటర్ మీద వెళ్ళగలిగేట్లు చేశారు.... అప్పుడు బుద్ధిగా కూర్చుంది. అలా కూర్చుంటే ప్రమాదం ఎందుకు జరుగుతుంది?....నడిపేవాడికి కితకితలు పెట్టి కులికిస్తే ఊరుకుంటాడా?....ఊర్కోడు దేనికో గుద్దేస్తాడు.... అదిగో వస్తోంది. హమ్మయ్య. ఇప్పటికి ఈ 8కి దయ కలిగింది....జరగండి....జరగండి....ఆ సోడా బండి తీయదేంటి?..ఆటోవాలా జరగదేంటి? 8 వస్తోంది..పక్కకు పక్కకు జరగండి.... ఆగినంక ఎక్కండి..ముందు నన్ను ఎక్కనీయండి. అరర్రర్రర్రరర్రరరే.... ఆగదేం పోతోంది....వెళ్ళిపోతోంది....

8 వెళ్ళిపోతోంది....ఇంత సేపు వడిగాపులు కాశానాదీనికోసం పోతోంది..బస్సెక్కడమంటె మాటలా! దానికీ రెకమెండేషన్లు కావాలి....అదిగో చూడు అక్కడ ఆగింది.. లేడీస్ ఎక్కేస్తున్నారు. బస్సుకూ మగబుద్ధే....ఈపక్షపాతం అఫెన్సే..అఫెన్స్.. అఫెన్స్ డిఫెన్స్.... డిఫెన్స్. సరళ తమ్ముడు డిఫెన్స్‌లో చేరాడట....పాపం సరళ మంచిది..'పాపం అనడం ఎందుకు?.. సరళ మంచిది. ఫరవాలేదు ఆడవాండ్లంటె దురభిప్రాయంలేదు..సరళ మంచులో తడిసిన మల్లెలా..కవిత్వం వచ్చేస్తుందోయ్... చల్లగా మాట్లాడుతుంది. వెకిలిగా నవ్వదు. వెకిలివేషాలు వేయదు. ఒళ్ళును నిర్లక్ష్యంగా.... చూసుకొమ్మని ముందు పెట్టదు.... మనసులు చెడగొట్టదు. సరళ మంచి స్నేహితురాలు....నీరజ? .... ఈ నీరజ మళ్ళీ మళ్ళీ మళ్ళీ గుర్తుకు వస్తుంటుందేం?....నీరజను చూస్తే కొంగు పట్టుకోవాలనిపిస్తుంది.చాలా? అది నీ వీక్‌నెస్ బాయ్!....హిందా? ఇంగ్లీషా? ప్రతి మనిషికో వీక్‌నెస్ వుంటుందట. నీరజ వీక్‌నెస్‌ను రెచ్చగొడుతుంది....ఆ కిటికీని మూసెయ్....సరళ తన తన ఉద్యోగంతో ఇంతకాలం కుటుంబాన్ని పోషించింది. తమ్ముణ్ణి చదివించింది. ఇంకా పెళ్ళి చేసుకోలేదు....కట్టిన చీర కట్టకుండా కొన్ని నెలలదాకా పోనీ ఓ నెలదాకా కటుకునే రంగు రంగుల చీరెలు లేవు సరళకి. నీరజకున్నాయి....అదిగో మళ్ళీ కిటికీ తెరిచావ్....నీరజ చీరలన్నీ ఉల్లిపొరల్లాంటివి. ఆమె ఖర్చు చూస్తే కోపం.... అసహ్యం.... ఏం ఎందుకు? తనిష్టం. సంపాదిస్తున్నది.... ఖర్చు పెడుతున్నది. అదే. అదే. అలాంటి దుబారా ఖర్చుకోసం యెందుకు సంపాదించాలి? పాపం. ఏ గిరిగానిలాంటి వాడికో ఆ ఉద్యోగం యిస్తే....అయితే ఆడవాళ్ళు ఉద్యోగాలు చేయకూడదా? ఎందుకు చేయకూడదూ? చేయాలి. సరళ చేయాలి. నీరజ చేయకూడదు. ఎంతమంది నీరజలో!.... ఎన్నెన్ని ఆఫీసుల్లో యెంతెంతమంది ఆరోగ్యాలు ఖరాబు అవుతున్నాయో! మగవాళ్ళు వున్నారోయ్.... విలాసానికి ఉద్యోగాలు చేస్తూ, మతులు పోగొట్టే షోకిల్లారాయుళ్ళు— వాళ్ళనూ తరిమేయ్,..నీరజను మరిచిపోవాలి..నీరజను మరచిపోవాలి. తలనొప్పి...నీరసం..కాళ్లు పీక్కుపోతున్నాయి.... తల వేడెక్కిపోతున్నది. ఈ వెధవ ఆబిడ్స్ చౌరాస్తా అయిపోయింది. వాహనాలు అటూ, ఇటూ తిరిగినట్లు. ఒకటే ఆలోచనల ముసురు. కొంచెం సేపు కూర్చుంటె బాగుండు.

కాని. ఎక్కడ?....ఎక్కడ? మూడవ పాద మెక్కడా? అంటే.... ఇక్కడా అని తల చూపించాడట బలి.... బలిచక్రవర్తా? శిబి చక్రవర్తా? ఏదో ఒక చక్రవర్తి. ఏదో ఒక చక్రవర్తికాదు. బలి చక్రవర్తే. ఏమిటో ఈ మధ్య జ్ఞాపకశక్తి కూడా మందగిస్తున్నది- మందగించదూ మరి. అదిగో డేంజర్ రైలు పట్టాలు క్రాసింగ్. నా రెండు పాదాలు ఎక్కడ పెట్టను? బస్సులో పెడదామనుకుంటున్నాను....రావడంలేదు. రోడ్డు మీద పెట్టాను. నిలవడం లేదు. బోనీ హోటల్ వైపు నడిస్తే - బాగానే వుంటుంది....కాని రోడ్డు దాటాలి. అమ్మో రోడ్డు దాటడమే!....అయినా నా జేబులంత బరువు కాదు.... ఇంకో ఎనిమిది వస్తే బాగుండు.


ఆ పోస్టర్ ముందు కుర్రాడు....అలా వెర్రివాడిలా నిలబడి చూస్తున్నాడేం! కొత్త పోస్టర్. ఓ అమ్మాయిని అన్ని కోణాల్నించి చూపిస్తున్న పోస్టర్. అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాడు అమ్మాయిని. ఛా....ఎలానిల్చుందో కెమెరా ముందు!.... అదేనా ఆ రంగం సాధించిన ప్రగతి?....

ఆ కుర్రాడింకా చూస్తూనే వున్నాడు. ఇన్ని వాహనాలొస్తున్నాయి. ఇంతగోల సృష్టిస్తున్నాయి....ఏవీ ఆ కుర్రాని ధ్యాసను మళ్లించలేకపోతున్నాయి! చెడిపోతున్నారు....కుర్రాళ్ళంతా చెడిపోతున్నారు. వెనకటి రోజుల్లో కుర్రాళ్ళెలా వుండేవారు?....ఆ రోజులు వేరు...ఆ కళారాధన వేరు. ఆ మనుషులువేరు. కల్తీలేని సరుకులు దొరికేవి....కల్తీలేని భావాలు పొంగేవి. 'సర్-చేంజ్ వుందా?' ఎవడ్రా వీడు?.... నేనేమన్న బ్యాంక్ ననుకున్నాడా? చేంజ్ (చిల్లర) కొట్టు ననుకున్నాడా?.... అందంగా నవ్వుతూ అడుగుతున్నాడు. వీడి అసాధ్యం మండిపోనూ....వీడూ సెక్సీగానే ఉన్నాడు....చొక్కా గుండీలు తీసి. ఛాతీ ఉబ్బించి .... అమ్మాయిలనే అంటున్నాంగాని..అబ్బాయిలూ సెక్సీగానే తయారవుతున్నారు రోడ్లమీదికి. "సార్, చేంజ్"-లేదు. ఉంది - ఇవ్వను- ఎందుకివ్వాలి?..ఇలాంటి వెధవలకి సహాయ నిరాకరణ చేయాల్సిందే. అప్పుడుగాని దారికి రారు. అంతంత ప్యాకెట్లు....షాపింగ్.... షూటింగ్, షర్టింగ్, శారీంగ్, నైలెక్స్, జార్జెట్: వీళ్ళకు డబ్బెలా వస్తుందో! అంత పెద్ద పొట్ట ఆయనకెలా వచ్చింది? ఇంత సేపు నిల్చున్నా బస్ రాలేదు. వచ్చిన ఆ ఒక్కటి ఆగలేదు....విమానంలోనైతే ఈపాటికి కాశ్మీరునుంచి కన్యాకుమారి దాకా పోవచ్చు. బస్సులో ప్రయాణం చేసే బతుకులకు పది కిలోమీటర్ల సీతాఫల్ మండి పదివేల కిలోమీటర్లంత దూరం. కాబట్టి..బట్టీ. బట్టీ...యంత్రం. ఎక్కడో విన్నానబ్బా. ఎక్కడబ్బా?! చెక్కడబ్బా. పాలడబ్బా....అమ్మో పాలడబ్బా! ఆరతి చంటాడికోసం పాలడబ్బా తెమ్మంది.... పాలడబ్బా కొనాలి....చంటాడు అప్పుడే డబ్బా తాగేస్తున్నాడు .... జేబుల్లో డబ్బాకు సరిపోయే డబ్బు లేదే! ఆఫీసులో గుర్తున్నా ఎవరైనా అప్పడిగేవాణ్ణి! నాలాంటి గుమాస్తాల


అనతి కాలములో ప్రగతి రథ చక్రాల
అవిరళ కృషి ఫలితమే నందిని
ఆర్థిక సంస్థ ఇరవై లక్షల వృద్ధికి
కారణము.




భారతీయ ఆర్థికాభివృద్ధికి సర్వత్రా ట్రక్కుల
రూపేణ మా కానుక అత్యల్పము – భారత
రహదారి ప్రాముఖ్యము, బట్వాడా
ట్రక్కుల ద్వారానే.



నందిని ఫైనాన్స్ ప్రై. లి.
1-2-524/3, సాగర్ వ్యూ' దోమల్‌గూడ.
హైదరాబాద్ - 500 029

పురోగమన పథంలో ప్రథమ సోపానం

దీపా అక్కినేని ఫొటో

మీకు కావాలా? అయితే ఈ క్రింది అడ్రసుకు 4 రూ॥లు ఎం. ఓ. చేయండి. వెంటనే "పెల్లి జమీందార్" చిత్రంలోని దీప, అక్కినేని వున్న కార్డు సైజు ఫొటోతోపాటు 1980 సినీడైరీ కూడా పంపబడును. డబ్బు కవరులో పెట్టి పంపకూడదు. ఎం. ఓ. ద్వారానే పంపాలి.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి. విజయవాడ-2.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు,హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టుద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.


డా॥ దేవర,
5/1,బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26,నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17. మార్కెట్టుడగ్గర, తెనాలి. ఫోన్ 551.

తెల్ల వెంట్రుకలు

మమ్మి మేము పోగుడుకోవటం యిష్టం లేదు. మా ఆయుర్వేదిక్ "కేశకాంతి" హెయిర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నలుపుగా మార్చును. ధర రు. 10/- 3 సీసాలు రు. 27/- ఇంగ్లీషు లేదా హిందీలో ఆర్డరు పంపండి.

Vijoy Commercial Co (B.H.18)
P. O. KATRISARAI (GAYA)

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.



అశోకా పెన్స్ & బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.



అశోకాపెన్‌వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)


బతుకులు—కావడి ఎందుకు? అదో బరువు. నాలాంటి గుమాస్తాల బతుకులు అప్పులపాలే. అసలు గుమాస్తాలంతా అప్పులు చేస్తున్నారా? వీరేశం అప్పులు చేస్తాడా? వాడెందుకు చేస్తాడు.... అత్తగారి ఆస్తి బోల్డెంత వుంది. మరి ఉద్యోగం ఎందుకు చేస్తాడు? అదో సరదా....కాదు అమ్మాయిలకోసం..అయితే గుమాస్తాలంతా గుమాస్తాలు కారు. ఉదాహరణకు నీరజ. మళ్ళీ నీరజ! తప్పేముంది? ఫర్ ఎగ్జాంపుల్...నీరజ వుంది. గుమాస్తాలా ఉందా? లేదు గెజిటెడ్ ఆఫీసర్ల ఆఫీసరులా ఉంది. అప్పులు చేస్తుందా....ఇస్తుందా? ఇస్తుంది. ఇస్తుందా?....ఏమో నాకైతే యెవ్వడూ యివ్వలేదు. కాని యివ్వ గలుగుతుంది. సరళ అప్పు యివ్వ గలుగుతుందా? లేదు. ఇస్తే పుచ్చుకుంటుంది. అంటే "ఈ ఆఫీస్ అనే వ్యవస్థ ఒక వైపు అప్పులు యిచ్చే వాళ్ళను. మరోవైపు పుచ్చుకునే వాళ్ళను తయారుచేస్తున్నది."వెరీగుడ్ ఫైండింగ్. ఇంతకి నా....అదే చంటాడి పాలడబ్బా సంగతేంటి? చంటాడికి పాలడబ్బా కొనలేని అసమర్థుడినా? ఈ అసమర్థత నాది కాదు. వ్యవస్థది....శెబాష్! వచ్చే జీతం డబ్బులను దుర్వినియోగం చేసి....అనవసరపు ఖర్చులుపెట్టి చంటాడికి పాలడబ్బా కొనలేకపోతే అదినా అసమర్థత. కాని వచ్చిన జీతం నేను, నా భార్య ఎంతో పొదుపుగా వాడినా మా మొట్టమొదటి సంతానం పాలడబ్బాకు మిగులుతూ లేదంటే అది మన ఆర్థిక వ్యవస్థ లోపం కాదూ?....వెరీ గుడ్డోయ్.

మనసులో ఏమిటీ అల్లరి!....ఆఫీసులో అల్లరి..బస్‌లో అల్లరి..రోడ్డుమీద అల్లరి.. భరించలేనిఅల్లరి..అందుకే పట్నంవదిలి.. ఏ పల్లెకైనా పారిపోవాలనిపిస్తుంటుంది.. పల్లెల్లో అల్లరి ఉండదా బుజ్జినాయనా.... పార్టీలు పల్లెల్లో ఎలా కొట్టుకుంటాయో తెలుసా?....చంటిగాడు అల్లరిచేసాడు—ముద్దొస్తుంది. ఆ లారీ మాత్రం చెవులను గుద్దేస్తుంది. ఎంత కసో దానికి మనుష్యులంటే! రాక్షసిలా అరుస్తుంది...ప్రాణాలు తీస్తుంది. రాక్షసిని చూశావా యెప్పుడైనా? చూశా....సినిమాల్లో. సినిమాల్లోనేనా? నీ పెళ్ళాం మంచిది కాబోలు....మీ యింటాయన....అదేనోయ్ యింటి ఓనర్....ఉత్తముడా? చరిత్రలో చదివావా! ఈ దేశాన్ని అప్పుడప్పుడు రాక్షసులు పరిపాలిస్తుంటారటగా!..అప్పుడప్పుడు..ఇప్పుడు కాదులే. ఏమో కావచ్చు....పోవచ్చు....రావచ్చు కాని ఆ కొండముచ్చు యింకా అక్కడే వున్నాడేం. పోస్టర్ అమ్మాయిని చూడటం అయింది. ఆ కళ్ళతో రోడ్డుమీది అమ్మాయిల్ని కొలుస్తున్నాడు. నిన్ను మా సమస్యల్ని పరిష్కరించే సంస్కర్తగా కాక ఇలా తయారుచేసుకుంటున్నాం నాయనా.

జరగండి సార్..ఎందుకు సార్?..పండ్ల బండి సార్..ఆమె పండ్లు ఎంత ఎర్రగా.. ఎవరి చెంపల్నో కొరికొచ్చినట్టు....ఆమె పిల్లికళ్ళు జబర్దస్తీగా చూసాయి. జబర్దస్తీ. ఈ బస్తీలో జబర్దస్తీ లేకపోతే వ్యాపారం నడవదు. చేయివేస్తేచాలు పండ్లు రాల్తాయి అంటుంది.అరటిపండు,ఓల్డ్‌జోక్. ఓల్డ్.. అదిగో వచ్చేస్తున్నాడు పరంధామయ్య. కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.... చెట్టంత మనిషైనా సరే అప్పు తీసుకున్నాడంటె పరంధామయ్య ముందు గడ్డిపోచే.... నడిబజార్లో నిలబెట్టి దులిపేయగలడు. అమ్మో వచ్చేస్తున్నాడు.... ఆరతి డెలివరీకి చేసిన బాకీ వారం రోజుల్లో యిస్తానన్నాను. ఎన్ని వారాలు గడిచాయో. ఈ పరంధామయ్య దినాలు, వారాలు, ఛా—అప్పిచ్చిన వైద్యున్ని యిలాగేనా తిట్టేది! హమ్మయ్య వెళ్ళిపోయాడు.... పరంధామయ్య వెళ్ళిపోయాడు.. ఈ పెన్నులవాడి గొడుగు భలే వుపయోగపడింది. పెన్నులవాడా..పెద్ద గొడుగువాడా వర్థిల్లు....వర్థిల్లు. నీ గొడుగు యింకా యింకా పెద్దదై వర్థిల్లుగాక! మమ్మల్ని అప్పులవాళ్ళ బారినుండి ఈ రోడ్డుమీద కాపాడుగాక.

రేస్‌కోర్స్.... రేస్‌కోర్స్. నడిబజార్లో రేసేమిటి వీడిమొహం! రేస్‌బుక్స్‌సార్. అదేం చీర జారిపోయిందా.... జార్చే కట్టుకున్నదా. రేస్.... రేస్‌బుక్స్‌సార్.... ఆఁ ఆఁ.... రేస్‌కోర్సే.... ఆమెను చూస్తుంటే రేస్‌లో గుర్రంలా పరుగెడుతోంది గుండె. సినిమాల్లోకంటె అధ్వాన్నం. అది బ్లౌజా. వొట్టి బ్రా.... గుర్రాలుకాదు, రైళ్ళు పరిగెడుతున్నాయి గుండెలో. రైలు వేగంగా పరిగెడుతుందా? గుర్రమా? ఏదో ఒకటి గుండె మాత్రం ఆ రెండింటికంటె వేగంగా కొట్టుకుంటుంది ఇలాంటి మాంసము ముద్దను చూస్తే.... అదేదో ఆనందం, ఆరాధన. ప్రేరణకాదు వుత్త వాంఛ. భ్రష్టుణ్ణిచేసే వాంఛ. ఆ అబ్బాయి ఆమె వెనకే నడుచుకుంటో పట్టుకొమ్మనే వచ్చని వీపును.... జారిపోతున్నదా అనిపించే చీరను చూస్తో అలా పిచ్చిగా నడుస్తున్నాడు. ఎవరైనా ఆమెను పక్కకు తీసుకపోయి ఆ చీర కాస్త మంచిగాకట్టి వీపును, ఆమె వక్షసంపదను కప్పే బ్లౌజ్ వేస్తే బాగుండును.... ఎన్నో చూపులు నడుస్తున్నాయి ఆమెవెంట. ఎద

ట్నించి చూసి కొందరలాగే నిలిచిపోతున్నారు. వాహనాలప్పుడు తగ్గి. ఆటోవాలతల బయటికిపెట్టి, కార్లకు తలలు మొలిచి. వీపులకు మొహాలు మొలిచి.... ఒక్క స్త్రీ ఒక్క మాంసంముద్ద.... అన్ని మనసుల్ని లాగి అందుకే అన్నారు.... ఆటంబాంబులో.... హైడ్రోజన్ బాంబ్‌లోనూ లేదు అతివలోనున్న శక్తి.... అదీ నేచర్.... హారన్.... హారన్....హారన్స్ విజిల్స్.... జల్దీ ఛలో.... జల్దీ ఛలో.... అరరరరె....రే ఏమయిందేమయింది ?.... ఏమైంది ?.... ఆక్సిడెంట్.... బాబోయ్ ఆక్సిడెంట్.... రండి.... రండి.... ఆక్సిడెంట్.... జరగండి.... జ ర గ ం డి.... జరుగు.... రక్తం.... రక్తం.... రక్తం మడుగులో.... అమ్మాయి.... ఇందాకటి అమ్మాయి.... పిచ్చిగాచూస్తూ నడిచి ఏదో ఫ్యాక్టరీ బస్ అయిపోయింది.... అంతా అయిపోయింది కొనప్రాణంకూడాలేదయ్యో బాబూ ముందునుంచి ఆమెనుచూస్తూ కట్ కోసి అమ్మాయిని శవంగామార్చాడుడ్రైవర్ వెనకనుంచి ఆమెను పిచ్చిగాచూస్తో నడిచి. బస్సును చూసుకోలేదు అమ్మాయి. ఆమె ఆటోయెక్కి వెళ్ళిపోయింది. ఆ వనితా స్త ముందు చేస్తే బాగుండేది. అయినా అద్దంలోచూస్తూ ఆటో డ్రైవర్ హంతకుడు కాదా ? ఆమెకు తెలియదు. తనవెనక ఏం జరిగింది!? పాపం అమ్మాయి అమ్మా నాన్నలకు వొక్కదేనో.... ఎంత గారాబు బిడ్డో.... ఎంత దారుణం! చుట్టూ యిన్ని సమస్యలు పెట్టుకొని ఎందుకీ మత్తు ?

రోడ్డుకో అందమైనదృశ్యాన్ని అంకితమిచ్చి ఆమె అమ్మాయి జీవితాన్ని బలి తీసుకుంది. ఛీ....ఛీ. ఎంత నీచంగా ఆలోచిస్తున్నాను. ఈ కుర్రాడి మరణానికి ఆమె ఎలా బాధ్యురాలు? అంతామాయ! అంతా మాయ అనుకుంటె ఎలా ? ఆమే కారణం ఆమె ఎలా కారణమవుతుంది ? ఆమె యిష్టం.... ఆమె యిష్టం వచ్చినట్లు వుంటుంది. మాట్లాడితే వుండీ వుండనట్లున్న ఆ కాస్త బట్టలను విప్పేసి నడుస్తుంది. పక్కనున్న భర్తకు....ముఖ్యంగా ఆమెకే అభ్యంతరం లేనప్పుడు మరొకరికేం అవసరం ? జరిగే ప్రతి ఆక్సిడెంట్‌కు స్త్రీయే కారణమైనట్టు ఏమిటా ఆలోచన ? అసలు చూసే కళ్ళలో మార్పు రావాలి.


రొమాంటిక్ రైటర్స్. పేర్లెందుకులే ఏమన్నారు ? నీది కానపుడు పూవులా.... స్త్రీ సౌందర్యాన్ని అలా చూస్తూ ఆనందించు. కాని- స్వామీ ఈ సౌందర్యం పూవులాంటి సౌందర్యంకాదే చూస్తూ ఆనందించడానికి,

అయినా అలా చూస్తారా ? అమ్మాయిదే తప్పు....అలా ఆడవాళ్ళను చూస్తూ నడుపుతాడా ? డ్రైవర్‌దే తప్పు....మన శాస్త్రాలు ఏం చెబుతున్నాయి?.... చెబుతున్నాయా ? చెప్పాయా ?....ఏదో ఒకటి కానీ. పురాణాలు ఏం చెబుతున్నాయి? "పర స్త్రీని తల్లితోసమానంగా చూడుము."

మరి మన నవలలు ఏం చెబుతున్నాయి? మన సినిమాలు ఏం చెబుతున్నాయి ? వాల్ పోస్టర్లు ఏం చెబుతున్నాయి ? బజారేం చెబుతున్నది ?....

ఫారన్ కంట్రీస్‌లో యింతకంటె అధ్వాన్నంగా వుంటుంది డ్రెస్సింగ్! నలమందు యెక్కడైనా నల్లమందే. వాళ్ళేదో గొప్పగా బతుకుతున్నట్లు ఎందుకీ దొంగ సాకులు.

లక్ష్మి చెప్పు. ఆమె తప్పులేదిందులో. నా రేడియో వాల్యూమ్ పెంచినందుకు పక్కింట్లో తలనొప్పి లేచిందంటే ఎట్లా ? మతిలేని అమ్మాయిగతి యింతే.... అసలు గంతలుకట్టి పంపాలి....ఇలాంటి అమ్మాయిల్ని బజారుకి యెందుకంటె.... బజార్ని సంస్కరించలేంగా. ఇదీ నీతి .. ఇదే నీతి!! సుమతి నీతి. భర్తృహరి నీతి. కవి చౌడప్ప నీతి. ఏయ్ కోతి అడ్డంలే. హమ్మయ్య లైట్ వస్తోంది. వచ్చేసింది. నాకు ఆక్సిడెంట్ జరగకముందే. తొక్కేస్తా ఎట్లాగైనా యెక్కేస్తా.... నొక్కేస్తా.... పో....పో....అందర్ ఛలో భాయ్.... ఆఁ. ఎక్కు....ఎక్కు....రైట్....హమ్మయ్య యెక్కేశాను. రైట్....కదలదేం.... ట్రాఫిక్ జాం సార్. ●



# ఆవాహన

అమ్మా! దిగి రావమ్మా
ఆకాశ శిఖరాగ్రాలనుంచి
అవనికి దయచేయవమ్మ

కరుణారస వాహినివై
తరుణాశా రాగిణివై
విశ్వమనో మోహినివై

అభంగ తరంగ మృదంగ ధ్వానముల
దిగ్దిగంతములు సంచలించగా
ఉద్ధతగతితో ఉధృతరుతితో
ఉద్ధరింపగా క్షుబ్ధలోకమును

చరణ స్వర్ణమంజీర రావముల
తరగల నురుగులు మెరిసిపోవగా
కరకంకణముల ఝుంకారమ్ముల
వరదాభయ భంగిమలు విరియగా

మందహాస మాధుర్యదీప్తితో
సుందర వదన ప్రసన్నస్ఫూర్తితో
ప్రణవశంఖ పర్జన్యఘోషణల
ప్రపంచమంతా పరవశించగా

మరుభూములుగా వగచే బ్రతుకుల
సిరులొలికే సస్యేందిర వెలయగ
శిథిల శిశిరముల నగ్నహృదయముల
చైత్రపత్ర కేతనము లూగగా

నిష్ఫల మానవ క్షుద్రకామనలు
భస్మరాసులై పెరిగిపోవు తరి
పావన జీవనధారాప్లావిత
నవ్యాశయములు ననలెత్తంగా

అణువణువున మణికింకిణి ఝుణఝుణ
లాస్యవిలాసము లావేశింపగ

శపమైన నరనారీ జనగణ
తప్తహృదయముల సుప్తభుజంగము
గుప్తశక్తులా పడగలూగగా

ముసిరిన చీకటి తెరలు చీలి
రసరమ్యసీమ మిరుమిట్లు గొలుపగా

రావమ్మా దిగి రావమ్మా
రాక కోసమే క్షణమొక యుగముగ

వేయికనులతో వేచిన మము
కరుణించి కరిగి
పరవళ్ళు సాగి
దరిజేర వేగ రావమ్మా !

—అమరేంద్ర